NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2009

# TELUGU HOME LANGUAGE: PAPER I

Time: 2 hours 70 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 10 pages.
2. Read the instructions to each question carefully.
3. Answer all questions.
4. All answers must be written in Telugu.

---

IEB Copyright © 2009

## 1. గ్రహించుట

ఈ క్రింది ఇచ్చిన "తృప్తిని మించిన ఐశ్వర్యం ఏముంది?" చదివి సారాంశాన్ని గ్రహించి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

# తృప్తిని మించిన ఐశ్వర్యం ఏముంది ?

(ఎల్లప్పుడూ కలిగినదాంతో తృప్తిచెందాలని చెప్పడం ఈ పాఠం ఉద్దేశం.)

**ఈ పాఠంలోని కొత్త పదాలు :**

రాజభవనం, మురిసిపోవు, కూడబెట్టు, హఠాత్తుగా, ప్రత్యక్షం, కరిగిపో
నెరవేరు, పసిడి, అంతర్ధానం, వేకువ, ఉద్యానవనం, పుష్పాలు, కళకళలాడ
మురిసిపోవు, పానీయం, ద్రవం, జవురుకొను, ఆశ్చర్యం, విముక్తుడ
చెంపలువేసికొను, చిరునవ్వు, సాష్టాంగపడు, దురాశ, శిక్ష, ఉపసంహరించ
జాలిపడు, తథాస్తు, యథారీతి, హేతువు.

* * *

చాలాకాలం కిందట గ్రీసుదేశంలో మిడాస్ అనే రాజు ఉండేవాడు అతడు గొప్ప ధనవంతుడు. అతని రాజభవనంలో ఒక పెద్ద గది నిండ బంగారం ఉండేది. కాని అతనికి తృప్తి ఉండేదికాదు. సంతోషమూ ఉండే కాదు. ఇంకా బంగారం కూడబెట్టాలని ఆశ. ప్రతి రాత్రీ బంగారం దాచి గదిలోకి పోయి బంగారాన్నంతా చూసుకుంటూ మురిసిపోయేవాడు.

అతడొక రోజు రాత్రి, రోజూలాగానే గదిలో బంగారాన్ని చూస్తూ " నా దగ్గర ఇంకా ఎక్కువ బంగారం ఉంటే ఎంత బాగుండేది ! ఇంకో గదిని కూడ ఆ బంగారంతో నింపేవాడిని కదా " అని మనసులో అనుకొన్నాడు. హఠాత్తుగ అతని ముందు ఒక దేవత ప్రత్యక్షమై ' మిడాస్ నీకేం కావాలి ?' అని అడిగింది వెంటనే అతడు ' నేను తాకిన ప్రతిదీ బంగారం కావాలి ' అన్నాడు. ఇప్పటికే నీ దగ్గర కావాల్సినంత బంగారం ఉంది. ఇంకా ఏం చేసికొంటావ్ ? అని దేవత ప్రశ్నించింది. ఈ బంగారమేం సరిపోతుంది. కూర్చొని తింటే కొన్ని రోజుల్లోనే కరిగిపోతుంది. అందువల్ల మరింత బంగారంకోసం తాను తాకిందల్లా బంగారంగా మారాలని ఆ దేవతను వరం కోరాడు. సరే ' నీ కోరిక నెరవేరుతుంది. రేపు ఉదయంనుండి నీవు తాకిన ప్రతి వస్తువూ పసిడిగా మారుతుంది. ' అని దేవత అంతర్ధానమైంది.

IEB Copyright © 2009

మిడాస్ ఎంతో సంతోషించాడు. ఏయే వస్తువులను తాకి వాటిని బంగారంగా మార్చాలో ఆలోచిస్తూ ఆ రాత్రి గడిపాడు. మరునాడు వేకువనే నిద్రలేచి ఎప్పుడు పొద్దుపొడుస్తుందా అని ఎదురుచూస్తూ కూర్చున్నాడు. పొద్దుపొడవగానే తన పడకను మొదట తాకాడు. వెంటనే అది పసిడిగా మారిపోయింది. గదిలోని అనేక వస్తువులను తాకాడు. తాకిన ప్రతి వస్తువూ బంగారంగా మారిపోయింది అతడు ఆశ్చర్యపడ్డాడు.

అతడు ఆనందంతో ఉద్యానవనంలోకి వెళ్ళాడు. తోటంతా అందమైన పుష్పాలతో కళకళలాడుతూ ఉంది. దేవత తన కిచ్చిన వరాన్ని మరచి వాటిని తాకాడు. వెంటనే అవి పసిడి పూలుగా మారిపోయాయి. ‘ సహజమైన పూలకంటె బంగారు పూలు ఎంత అందంగా ఉన్నాయి’ అని మురిసిపోయాడు.



అతనికిఆకలివేసింది.భోజనాల గదిలోకి వెళ్ళాడు. సేవకులు రకరకాల ఆహార పదార్థాలూ పానీయాలూ తెచ్చిపెట్టారు. అతడు చేతిలోకి తీసికొన్న ప్రతి పదార్థం బంగారంగామారింది. పానీయాలు బంగారు ద్రవాలుగా మారిపోయాయి.అతనికి బాధకల్గింది. అంతలో ముద్దుల కూతురు పరుగెత్తుతూ వచ్చి అతణ్ణి కౌగిలించుకొంది. అతడు ఆ పాపను జవురుకొని కౌగిలించుకున్నాడు.పాపం! ఆ పాప కూడా బంగారుబొమ్మ అయిపోయింది. ఈసారి అతని ఆశ్చర్యానికి దుఃఖం తోడైంది. తినడానికి తిండిలేదు.తాగడానికి నీరులేదు. తన ప్రియమైన కూతురూ బంగారై పోయింది. ఏది తాకినా బంగారమౌతోంది. దుఃఖించాడు. భయపడ్డాడు. “ ఓ దేవతా ! నన్ను క్షమించు ! ఈ వరాన్ని వెనక్కు తీసికొని నన్ను ఈ బాధనుండి విముక్తుణ్ణిచెయ్యి ” అని వేడుకొని చెంపలు వేసికొన్నాడు. దేవత చిరునవ్వుతో ప్రత్యక్షమై ‘ ఇంకా ఏం కావాలి మిడాస్ ’ అంది.

IEB Copyright © 2009

అతడు ఆ దేవత పాదాల ముందు సాష్టాంగపడ్డాడు. " ఓ దేవతా ! నన్ను క్షమించు, నా దురాశకు తగిన శిక్ష వేశావు. బుద్ధి వచ్చింది. నీ ఇచ్చిన వరాన్ని ఉపసంహరించు. నా కూతుర్నీ ఇతర వస్తువుల్నీ మామూలుగా ఉండేటట్లు చెయ్యి తల్లీ !" అని వేడుకొన్నాడు. దేవత జాలిపడి ' తథాస్తు' అంది. ఆనందంతో పొంగిపోయాడు. వెంటనే మామూలు పాపరూపమొచ్చింది. ఆదరాబాదరా ఆహార పానీయాల్ని ముట్టుకున్నాడు. అవి యథారీతిగా ఐపోయాయి. గబగబా భోంచేసాడు. నీరు తాగాడు. ఆనందంతో వెళ్ళి పడకపై నడుం వాల్చాడు. పడక కూడా మామూలుదై పోయింది.

హాయిగా పడకపై కూర్చొని ' దురాశ ఎంత చెడ్డది ' అనుకున్నాడు. తృప్తిగా ఉండటమే మంచిదనుకున్నాడు. తోటలోకి వెళ్ళాడు. ప్రతి పూవునూ తాకి వాటిని మామూలు పూలుగా మార్చాడు. దేవత సంతోషించింది.

బాలలూ ! దురాశ దుఃఖానికి హేతువుకదా !

## ప్రశ్నలు

1.1 ఈ కింది పదాలకు అర్థాలు రాయించండి .

1.1.1 మురిసిపోవు – సంతోషపడు

1.1.2 ప్రత్యక్షం – కంటికి కనబడు

1.1.3 పసిడి – బంగారం

1.1.4 నెరవేరు – పూర్తియగు

1.1.5 పొద్దు పొడుచు – సూర్యుడు ఉదయించు

1.1.6 ఉద్యానవనం – తోట

1.1.7 పుష్పాలు – పూలు (7)

IEB Copyright © 2009

1.2 ఈ కింది పదాలను సొంత వాక్యాలలో రాయించండి

1.2.1 కూడబెట్టు ____________

1.2.2 మురిసిపోవు ____________

1.2.3 కూర్చొని తిను ____________

1.2.4 కరిగిపోవు ____________

1.2.5 వరంకోరు ____________

1.2.6 ఎదురుచూచు ____________

1.2.7 మారిపోవు ____________ (7)

1.3 ఈ కింది ప్రశ్నలకు జవాబులు రాయించండి.

1.3.1 మిడాస్ అనే రాజుకు ఏవి ఉండేవి కావు?

1.3.2 మిడాస్ ఎలా మురిసిపోయేవాడు?

1.3.3 మిడాస్‌కు ఇంకా బంగారం కావాలనే కల్గింది?

1.3.4 దేవత మిడాస్‌కు ఇచ్చిన వరం ఏమిటి?

1.3.5 మిడాస్ తాకగానే ఏవేవి బంగారంగా మారాయి?

1.3.6 మిడాస్ దేవతను ఎందుకు వేడుకొన్నాడు?

1.3.7 దేవత మిడాస్‌తో రెండోసారి ఏమంది?

1.3.8 మిడాస్ చివరకు ఏమి అనుకొన్నాడు?

1.3.9 దుఃఖానికి హేతువేది?

1.3.10 మిడాస్‌కు ఇచ్చిన వరం దేవత మీకు ఇస్తే మీరేం చేస్తారు? (10)

1.4 ఈ కింది ఒకే అర్థమున్న పదాలను ఒక చోట రాయించండి.

1.4.1 ఆనందపడు - సంతోషపడు , మురిసిపోవు

1.4.2 గది - అర , రూమ్ (2)

1.5 ఈ కింది పదాలలోని భేదాన్ని రాయించండి.

1.5.1 విద్య – అవిద్య

1.5.2 ఆరోగ్య – అనారోగ్యం

1.5.3 సహజం – అసహజం

1.5.4 సమానత – అసమానత (4)

**30 marks**

2. **కుందించి వ్రాయండి**

ఈ క్రింది ఇచ్చిన కథ చదివి దానికి ¼-వ పేజీకి తగ్గించి వ్రాయండి.

# బుద్ధదేవుని పునరాహ్వానము

['కరుణశ్రీ' అనేది జంధ్యాల పాపయ్యశాస్త్రి గారి కలంపేరు. శాస్త్రిగారు గుంటూరుజిల్లా కొప్పర్రు గ్రామంలో క్రీ.శ. 1912 ఆగస్టు 4వ తేదీన జన్మించారు. సంప్రదాయబద్ధంగా కావ్యశాస్త్రాలను అభ్యసించారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారి ఉభయ భాషాప్రవీణ పట్టాన్నీ, హిందీ సంస్కృత భాషా ప్రవీణపట్టాన్నీ సాధించారు. గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేశారు. వారి 'ఉదయశ్రీ' (ఐదు భాగాలు), విజయశ్రీ, కరుణశ్రీ కావ్యాలు సకలాంధ్రదేశాన్ని పులకింపజేశాయి. తెలుగుబాల, అరుణ కిరణాలు, కరుణామయి; బాలకోటేశ్వర తారావళి, శ్రీనివాసోదాహరణం, ఆనందలహరి వంటి అనేక కృతులు రచించారు. ఉత్తమ విమర్శలు వెలయించారు. సంస్కృత నాటకానువాదాలు సాగించారు. హిందీకవిత్వాన్ని అనుసృజించారు. పోతన భాగవత ప్రథమ స్కంధానికి వ్యాఖ్యానం వ్రాశారు. వారి కావ్యాలు ఇతర భాషలలోకి అనువాదం చేయబడ్డాయి. వారి కావ్యఖండికలు గాయకచక్రవర్తి ఘంటసాలచేత మధురమంజులకంఠులు సూరిబాబు గారిచేత గానంచేయబడ్డాయి.

శాస్త్రిగారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వాన్నీ, ఉత్తమ కవిత్వబహుమానాన్నీ అందుకున్నారు. సువర్ణఘంటాకంకణ కనకాభిషేక గౌరవాలు పొందారు. 'కవితాకళానిధి' బిరుదునందుకున్నారు. వారి రచనలను గూర్చి విశ్వవిద్యాలయాలు పరిశోధనలు చేశాయి.

'బుద్ధదేవుని పునరాహ్వానము' అనే ఈ పాఠ్యభాగం 'ఉదయశ్రీ' (ఐదవభాగం)నుంచి గ్రహించబడింది. స్వార్థం, విద్రోహం, దుష్ప్రచారం, అశాంతి, హింస, యుద్ధోన్మాదం, జాత్యహంకారం అన్నీకలిసి ఈ లోకంలో ప్రళయాన్ని సృష్టిస్తున్నాయని ఆవేదనను వ్యక్తంచేస్తూ, శాంతిసౌఖ్యాలను ప్రసాదించడంకోసం మళ్లీ దిగిరావలసిందిగా బుద్ధదేవుని ఆహ్వానిస్తున్నారు కరుణశ్రీ గారు. ఇది ఈ పాఠంలోని ప్రధానాంశం.]

దయసేయంగదవయ్య శాక్యముని చంద్రా! నీ పదస్పర్శచే
గయిసేయం గదవయ్య భారతమహీఖండంబు; దీవ్యత్కృపా
మయమందార మరందబిందు లహరీ మందస్మితాలోకముల్
దయసేయంగదవయ్య మానవ మనస్తాపంబు చల్లారగన్. 1

స్వార్థజ్వాలల దేశభద్రతలు స్వాహాయయ్యె; విద్రోహముల్
వర్ధిల్లెన్; కుటిలప్రచారములు దుర్వారంబులయ్యెన్; మన
స్స్పర్ధా సంకులమైన యీ జగతికిం శాంతిం బ్రసాదింప సి
ద్ధార్థస్వామి! మఱొక్కమారు దిగిరావయ్యా పురోగామివై. 2

హింసాశక్తులు రక్తదాహమున దండెత్తెన్ దరిద్రప్రజా
సంసారమ్ములపై; పురోగమనముల్ స్తంభించె; స్వాతంత్ర్యమే
ధ్వంసం బయ్యె; కిరాతశాతశరవిద్ధంబైన యుద్ధారుణీ
హంసన్ గాయము మాన్పి కావవలెనయ్యా! రమ్ము వేగమ్ముగన్. 3

ఆటంబాంబుల బీటవాఱినది బ్రహ్మాండంబు; సద్భావమే
మోటై పోయెను; పంచశీల పథకమ్ముల్ దుమ్మువట్టెన్; దురా
శాటోపంబులు హద్దుమీఱినవి; పోరాటమ్మె ఆరాటమై
లూటీచేసిరి మానవత్వమును ఆలోకింపు లోకప్రభూ! 4

యుద్ధజ్వాలలు మూగె; భీతిలి జగమ్ముయ్యాలలూగెన్, రుషా
క్రుద్ధవ్యాఘ్రము "గాండ్రుగాండ్రు" మనుచున్ గ్రొన్నెత్తురుల్ త్రాగె, జా
త్యౌద్ధత్యమ్ములు రేగె; దుండగుల యత్యాచారముల్ సాగె; నో
సిద్ధార్థా! ప్రళయాగ్నులార్పవె! ప్రజాశ్రేయమ్ము చేకూర్పవే! 5

**10 marks**

IEB Copyright © 2009

## 3. వ్యాకరణం

క్రింది పేరాను చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

3.1 అదే అర్థం వచ్చే మరి రెండు పదాలను రాయండి.

3.1.1 భంగి ____________ ____________

3.1.2 నెయ్యము ____________ ____________ (4)

3.2 క్రింది మాటలకు పర్యాయ పదాలను రాయండి

3.2.1 అగ్ని ____________________________________

3.2.2 నాట్యం ____________________________________

3.2.3 అధికారం ____________________________________

3.2.4 రైతు ____________________________________ (4)

3.3 క్రింది మాటలను సొంత వాక్యాలలో ప్రయోగించండి.

3.3.1 పాలుపోలేదు ______________

3.3.2 విపులంగా ______________

3.3.3 పొరుగూరు ______________

3.3.4 అధికారులు ______________

3.3.5 అట్టహాసం ______________ (5)

3.4 వ్యతిరేకార్థాలనిచ్చే మాటలను రాయండి.

3.4.1 భయం ______________

3.4.2 సుఖం ______________

3.4.3 మానవుడు ______________

3.4.4 పేదవారు ______________

3.4.5 మర్యాద ______________

3.4.6 సౌభాగ్యం ______________ (6)

IEB Copyright © 2009

3.5 కింది మాటలకు అదే అర్థాన్నిచ్చే మరి రెండు మాటలు రాయండి.

3.5.1 భాగ్యం __________ __________

3.5.2 పుష్కలం __________ __________

3.5.3 ఈశ్వరుడు __________ __________ (6)

3.6 కింద రెండు చొప్పున సామాన్య వాక్యాలున్నాయి. వాటిని కలిపి సంశ్లిష్ట వాక్యాలు చేయండి.

ఉదా : రాము ఇంటికి వచ్చాడు. రాము అన్నం తిన్నాడు.
= రాము ఇంటికి వచ్చి అన్నం తిన్నాడు

3.6.1 రవి పళ్ళు తోముకున్నాడు. కాఫీ తాగాడు.

3.6.2 సీత బజారుకి వెళ్ళింది. సీత చీర కొనుక్కున్నది.

3.6.3 నాన్న పొద్దున్నే లేచారు. నాన్న ఊరికి వెళ్ళారు.

3.6.4 టీచరు క్లాసుకి వచ్చింది. టీచరు పాఠం చెప్పింది.

3.6.5 పాప పాలు తాగింది. పాప నిద్రపోయింది. (5)

**30 marks**

**Total: 70 marks**

IEB Copyright © 2009